*తేది: 22-11-2011.*

*మాన్యులైన ప్రధానమంత్రివర్యులకు ,*

*సాదర ప్రణామములు !*

*భారత దేశ సంస్కృతి మరియు ప్రాచీన పరంపరలో ఋషులు-మునులు-సన్యాసులు జాతి హితము కొరకు న్యాయ పూర్ణమైన ప్రభుత్వము విషయములో పరిపాలకులకు ఎల్లపుడు దేశ ధర్మము గురించి గుర్తు చేయడం జరుగుతూ ఉన్నది. నేను ఒక సన్యాసిని. ప్రత్యేక్ష రూపములో రాజనీతి లో పనిచేయుట నా సన్యాసి - ఆశ్రమ ధర్మమునకు వ్యతిరేకము ఐ ఉన్నది, ఐనను మహర్షి వశిష్టుడు విశ్వామిత్రుడు, సాందీపని, మహర్షి దయానందులు, స్వామీ వివేకానందులు, మహా యోగి అరవిందులు మరియు పూజ్య మహాత్మా గాంధీ మొదలైన వారు తమ తమ ఆదర్శములను పాటిస్తూనే దేశ ప్రజల మేలు కొరకు పనిచేయుట తమ నైతిక విధ్యుక్త, ఆధ్యాత్మిక కర్తవ్యముగా భావించారు.*

*మీరు ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికశాస్త్రజ్ఞులు మరియు వర్తమాన భారత ప్రధానమంత్రిత్వ బాధ్యత నిర్వహణలో ఉన్నారు. ఈ కారణము వలన భారత ప్రజానీకానికి మీరు తండ్రి సమానులు మరి వారి పాలన పోషణ రక్షణల భాధ్యత తమ పైన ఉన్నది.* ***నీతి బోధకులు చాణక్యులు తమ అర్థ శాస్త్రములో " సుఖస్య మూలం ధర్మః , ధర్మస్య మూలం అర్థః అర్థస్య మూలం రాజ్యం, రాజ్యస్య మూలం ఇంద్రియ జయః "*** *అన్నారు . దీనిలో ఐశ్వర్యము, సమృద్ధి కలిగిన రాజ్యము గురించి చెప్ప బడినది. ఒక చక్కని రాజ్యములోనే ధనార్జన, రక్షణ, అభివృద్ధి, పంపిణీ మరియు తద్వారా సమత తో కూడిన సర్వతోముఖాభివృద్ధి కలుగుతాయి. దాని వలన ప్రజానీకానికి , దేశమునకు సుభిక్షము కలుగుతుంది. మను ధర్మ శాస్త్ర కర్త మహర్షి మనువు ఆర్థిక సంబంధమైన విషయములో "***సర్వేషామేవ శౌచానాం అర్థ శౌచం పరమ్ స్మృతం***" అనగా పవిత్రతలన్నిటిలో ఆర్థిక శుచిత్వము సర్వ శ్రేష్ఠ మన్నారు.*

*ప్రస్తుత తరుణంలోని ప్రజా హితము మరియు దేశ హితము కొరకు* ***మూడు ముఖ్య సమస్యల*** *గురించి అవినీతి, పక్షపాతము మరియు దోపిడీలతో పీడితులైన కోట్లాదిమంది దేశ ప్రజల పక్షమున నేను తమకు ఈ లేఖ వ్రాస్తున్నాను.. జాతీయప్రాముఖ్యత కల ఈ సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి మరియు చేపడుతున్న చర్యలు రాబోయే ఒకటి రెండు వారములలో మాకు తమరు తప్పక తెలియ చేయగలరని నా విశ్వాసము. నేడు మన దేశమే కాక సంపూర్ణ ప్రపంచము ఒక పెద్ద ఆర్థిక సమరము వైపు నడుస్తున్నది ప్రపంచములో నాల్గవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థా కేంద్రము భారత దేశము. కేంద్ర ప్రభుత్వము విదేశములలో జమ చేయబడి ఉన్న నల్ల ధనమును మరియు దేశము ఆంతరిక వ్యవస్థలో నడుస్తున్న*

సమానాంతర నల్ల ధన వ్యవస్థను  నిర్మూలించి దేశములో వెంటనే ప్రామాణికత గల గట్టి చర్యలు చేపట్టినచో ప్రపంచములో ఆర్థికమహాశక్తిగా భారత దేశము ఎదుగుటను ఎవరూ అడ్డుకొనజాలరు **నల్లధనము తో** పాటుగా అవినీతి మరియు సామాజిక అసమానతలను సంఘర్షణలను  కూడా సమాప్తం చేయటానికి కేంద్ర ప్రభుత్వం **వ్యవస్థా పరివర్తన** దిశలో తక్షణము ప్రభావపూర్ణమైన అడుగులు వేయటము అత్యంత ఆవశ్యకము.

జాతి హితమై, రాజ్యాంగబద్ధమైన పనులు చేయటానికి ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఎన్నుకోబడతాయి.   ఒకవేళ ప్రభుత్వం తన రాజ్యాంగబాధ్యతలను నిభాయించకపోతే అది అధికారములో ఉండటానికి తమ నైతిక హక్కును కోల్పోతుంది. ప్రభుత్వం  శీతాకాల సమావేశాల్లో ఈ  మూడు సమస్యల పైన  సహేతుకమైన వ్యవహారికమైన మరియు అత్యంత  ఆవశ్యకమైన క్రింద తెలిపిన అడుగులు వేయకపోతే, నాతో సహ 121 కోట్ల భారతీయులు ప్రజాస్వామ్య యుతంగా యావత్తు దేశములో ఆందోళన చేయటానికి సిద్ధం అవుతారు, దానంతటికీ కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. నేడు ప్రపంచమంతా ఒక విప్లవాత్మక పరివర్తన దిశలో పరుగిడుతున్నది. 80 కు మించిన దేశాల్లో పెద్ద ఆందోళనలు నడుస్తున్నాయి.  కొన్ని దేశాలలో పరివర్తన జరిగింది , కొన్నింట్లో అవుతూఉన్నది. ఈ మూడు సమస్యలపైన సమగ్ర చర్యలు చేపట్టకపోతే భారత్ లో కూడా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరగబోయే తిరుగుబాటు, విద్రోహము, లేదా  దేశవ్యాప్త జనాక్రోశమునకు స్వయముగా మీరు మీ ప్రభుత్వము బాధ్యులుఔతారు. ఒకవేళ మీరు సాహసం చేసి ఈ మూడు అంశములపైన జాతిహితమైన సాహసపూర్ణ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటే దేశము యుగ యుగాల వరకూ మీకు కృతజ్ఞతాపూర్వకంగా ఉండగలద . మరో విషయం, దేశం లోని అధికశాతం ప్రజలు ఈ  అన్యాయ పూర్ణ శాసన వ్యవస్థ కారణంతో పేదరికము, ఆకలి, క్షామము, అవిద్య నిరుద్యోగములతోపాటు నక్సల్వాదము, మావోవాదము మరియు ఇతర ఆర్థిక సామాజిక అసమానతలకు గురి కాబడుతున్నారు, ఇక్కట్లు సంఘర్షణలు చవి చూస్తున్నారు   మరోప్రక్క దేశానికి చెందిన సుమారు 400 లక్షల కోట్ల రూపాయలు దోపిడీ చేయబడినాయి. దేశానికి చెందిన ఈ నల్ల డబ్బుతో దేశానికి చెందిన కొంతమంది ద్రోహులు మరియు యూరోపు దేశాలవారు విలాసము, వికాసము పొందుతున్నారు.
మనము ఆకలి, నిస్సహాయత అవమానములకు  గురి అవుతున్నాము.

ఈ శీతాకాల సమావేశాల్లో నేజాతిహితమునకు గాను మేము క్రింద వివరించిన మూడు సమస్యలను గురించి ప్రభుత్వము తగిన గట్టి చర్యలు  చేపడుతుందని నా పూర్ణ విశ్వాసము ...

**నల్ల ధనముతో  పాటు అవినీతి, మరియు వ్యవస్థా  పరివర్తన అనే  ఈ మూడు అంశములపైన కేంద్ర ప్రభుత్వ ఖచ్చితమైన రణనీతిని మేము తెలియ గోరుతున్నాము. ప్రభుత్వం కనుక గట్టి గాతలచు కొంటే పార్లమెంటు శీతాకాల సమావేశాలలోనే ఈ క్రింది మూడు చర్యలు చేపట్టగలదని యావత్తు జాతి పక్షాన మీ నుండి ఆశిస్తున్నాము**

## I. *121* *కోట్ల ప్రజలహితమునకై మా ముఖ్య డిమాండు : నల్ల ధనాన్ని దేశానికి ఇప్పించడం* :-

*<u>విదేశాలలో భారతీయ పౌరులు దాచిపెట్టి ననల్ల ధనాన్ని,అక్రమ సంపదను</u> ఈ శీతాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం ఒక తీర్మానము చేసి జాతీయ సంపదగా ప్రకటించాలి,. విదేశాలలో జమచేయబడిన నల్ల డబ్బు వివరాలకై ప్రభుత్వం క్రింద తెలిపిన ఐదు ఉపాయములు లేదా ప్రక్రియల ద్వారా తక్షణం చర్యలు చేపట్టా లి మరియు దేశ ఆంతరిక అర్థవ్యవస్థలో పేరుకుని ఉన్న నల్ల డబ్బును నిర్మూలించుట కొరకు ముఖ్యంగా రెండు ఉపాయాలను వేగిరము అమలుపరచి ఈ దేశానికి ఆర్థిక , సామాజిక న్యాయము ఇప్పించాలి.*

### A. విదేశాలలో జమచేయబడిన నల్ల ధనం వివరాలను తెలుసుకోటానికి, దే శంలోకి తెప్పించటానికి చేపట్ట వలసిన ముఖ్య చర్యలు : -

1. *గత 30 ఏళ్లలో తమకు తమ కుటుంబ సభ్యులకు తమ ట్రస్టు లు లేదా తమకు చెందిన ఇతర సంస్థానములకు దేశ విదేశాల లో ఏబ్యాంకులలో ఎంతెంత ధనము లేదా ఇతర సంపదలు ఉన్నాయో , మరియు దేశంలో కూడా తమ , తమకు సంబంధించిన వ్యక్తులకుల పేర్లతో ఎంత భూమి,భవనములు ధనము మరియు ఇతర సంపద ఉన్న వో వివరించుతూ స్వాతంత్ర్యానం తరము గత 30 ఏళ్ల లో, అసెంబ్లీ/పార్లమెంటు సభ్యులుగా ఉంటున్న మరియు గతంలో ఉన్న వారందరూ ఒక ప్రమాణ పత్రమును ప్రభుత్వం నియమించిన ఒక యోగ్య అధికారి ద్వారా విధానసభ అధ్యక్షులకు / లోక్ సభ అధ్యక్షులకు , రాజ్యసభ సభాపతి లేదా ప్రదానమంత్రిగారికి అందించాలి. చనిపోయినవారి తరఫున వారి వారసులు ఈ ప్రమాణ పత్రమును ఇవ్వాలి.*

2. *స్వాతంత్ర్యానంతరము గడచిన 30 ఏళ్లలో మేయర్లు విధాన సభ పార్లమెంటు సభ్యులు మొదలైన ఉన్న త రాజకీయ పదవులలో ఉన్న వారిపై వారి ప్రమాణ పత్రము ఆధారంగానూ అట్లే మొదటి తరగతి ప్రభుత్వాధికారులు, మరియు 20 కోట్ల రూపాయలకు మించిన వ్యాపారం చేసే పెద్ద పారిశ్రామిక వేత్తల పైనా, ఎటువంటి వివక్షత లేకుండా సమాన రూపంలో ప్రివెన్షన్ అఫ్ కరప్షన్ అండ్ మనీ ల్యాండిరిగ్న్ ఏక్ట్ మొదలైన వాటి బలంతో ఒక జనాల్పర్పస్( F.I.R ), నమోదు చేసి , ప్రపంచము లోని అన్ని దేశముల నుండీ ఆయా దేశాలలో జమచేయబడిన వారికీ , వారి కుటుంబ సభ్యులకు , వారి సంస్థలకు చెందిన ధనము, అన్య సంపదల విషయాలలో వివరణ కోరాలి. ఈ శీతాకాల సమావేశాల్లో నేకేంద్రప్రభుత్వము ఈ విషయము గురించి ఒక ప్రతిపాదన తెస్తే ప్రజానీకానికి ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం నిలబడుతుంది. ఎవరిపేరయినా విదేశాలలో అక్రమధనము లేక అన్య సంపదలతో ముడిబడి ఉంటే ఈ ఏక్టు ఆధారంగా ప్రపంచంలోని అన్ని దేశాలు ఎటువంటి ఒప్పందాలు లేకుండానే యూ.ఎన్. నిబంధనలను అనుసరించి మనకు ఈ వ్యక్తుల విషయంలో సమాచారము అందించాలిసిన బాధ్యత కలిగి ఉంటాయి. ప్రపంచం లోని 204 దేశాల న్నీ ఈ ఏక్టు క్రింద వచ్చిన వాటిని గణింపదగిన అపరాధముగా పరిగణిస్తాయి దేశ విదేశాలలో అక్రమ ధనము అక్రమ సంపదల రూపంలో ఏమీ లేని వారు గనుక ఉంటే అటువంటి నాయకులను, అధికారులను పెద్ద వ్యాపారులను దేశం యావత్తు గౌరవప్రద దృష్టి తో చూస్తు ంది వారు అగ్ని పరీక్షలో ఉత్తీర్ణులయి బయటపడితే అది వారి నీతి నిజాయతీలకు అన్ని టికీ మించిన ఋజువు అవుతుంది*

.

**3.** *ప్రపంచ వ్యాప్తముగా కరప్షన్ అండ్ మనీ లాండ్రింగులకు విరుద్ధముగా చర్యలు చేపట్టుటకుపొలిటిక్లీ ఎక్స్పోజ్డ్ పర్సన్స్(పి.ఈ.పి) ఒక అందరూ అంగీకరించిన సదుపాయము మరియు కొలమానముగా ఉన్నది. దీని ఆధారముగా నల్ల ధనము విషయములో అంతర్జాతీయ ఆధారముల పైన సూచనలను ఇచ్చిపుచ్చుకొనుటకు, తీవ్రమైన పరిశోధనగావించుటకు మరియు లూటి చేయబడిన సంపదను వసూలు చేసు కొనుటకు అవకాశము ఉన్నది. అందుచేత కేంద్ర ప్రభుత్వము (పి.ఈ.పి) ఆసరాతో బొఫోర్సు మొదలు కొని 2 జీ మరియు కామన్ వెల్త్ కుంభకోణము మొదలైన అన్ని కుంభకోణములలో చేరిన వ్యక్తుల పైన వెంటనే చర్యలు చేపట్టి వారి విదేశీ కాతాల విషయుములో అవసరమైన వివరాలను వెంటనే సంపాదించవలెను. మరియు "యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ అగేనిస్ట్ కరప్షన్" 2003 (యు.ఎన్.సి.ఈ.సి) చట్టము దృష్టిలో ప్రపంచములోనే ఒక గొప్ప శక్తి శాలి అయిన మార్గము. ' పొలిటిక్లీ ఎక్స్పోజ్డ్ పర్సన్స్(పి.ఈ.పి) ' నిబంధనల ఆసరాతో కేంద్ర ప్రభుత్వము విదేశములలో దాచబడిన నల్ల ధనము యొక్క వివరములను తెలుసు కొనుటలోనూ, మరియు దానిని దేశములోనికి తెప్పించుటకున్నూ, దీని ద్వారా నిండు నిజాయితీతో ప్రయత్నించవలెను, మరియు ముందు ముందు నల్ల ధనము జమ చేయకుండా కట్టుదిట్టమైనఏర్పాట్లు చేయవలెను .*

*అంతే కాక పొలిటిక్లీ ఎక్స్పోజ్డ్ పర్సన్స్(పి.ఈ.పి) విషయములో అంతర్జాతీయ సదుపాయము / సహకారము అందించే ఇతర ఉన్నత సంస్థలు*

*(i) ' ఫైనాన్సియల్ ఏక్షన్ టాస్క్ ఫోర్సు అగైన్స్తు మనీ లాండిరిన్గ్ ' - 2003 (ఎఫ్.ఏ.టి.ఎఫ్)*

*(ii) 'యునైటెడ్ నేషన్స్ ఆఫీసు అఫ్ డ్రగ్స్ అండ్ క్రైమ్' - 2002 (యు.ఎన్.ఒ.డి.సి)*

*(iii) 'థర్డ్ ఈ.యు. మనీ లాండిరిన్గ్ డైరేక్టివ్' - 2005*

*(iv) వరల్డ్ బ్యాంకు మరియు యు.ఎన్.ఒ.డి.సి ఉమ్మడి ఏర్పాటు ' స్టోలేన్ ఎస్సెట్స్ రికవరీ ఇనిసిఎటివ్ ' - 2007 (ఎస్.టి.ఏ.ఆర్)*

*(v) బేసిల్ కమిటి ఆన్ బ్యాంకింగ్ సూపర్విజన్ యొక్క ' కస్టమర్ డ్యూడెలిజెన్స్ ఫర్ బ్యాంక్స్ ' (బ్యాంకు ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్- 2001 )*

*(vi) ' ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ - 1961 (ఒ.ఈ.సి.డి) మొదలైనవి.*

**4.** ఎఫ్.డీ.ఐ, ఎఫ్. ఐ. ఐ. ,మార్గంలో దేశ విదేశ బ్యాంకు కాతాదారులకు చేరిన డబ్బుగానీ, చేరుతున్న డబ్బుగానీ,అట్లే షెల్ కంపనీ, ట్రస్ట్ ఇతర ఆర్థిక సంస్థల' బెనిఫిషియల్ ఓనర్షిప్' ను డిక్లేర్ చేయవలసిన నిబంధనను శీఘ్రమే చేయవలెను. భారత్ ద్వారా విభిన్న దేశాలతో చేయబడిన ముఖ్య ఒప్పందాలు టాక్సు ఇన్ఫర్మేషన్ ఎక్స్చేంజ్ ఎగ్రిమెంటు, (టి.ఐ.ఇ. ఏ.) మరియు డబల్ టాక్సేషన్ ఎగ్రిమెంటు (డి.టీ..ఏ.ఏ) లు విదేశాలలో జమ చేయబడిన నల్ల డబ్బు వివరాలను పొందటంలో అట్లే దేశంలోనికి తీసుకొనిరావటం లో సంపూర్ణ సామర్థ్యం లేనివని ప్రపంచములోని గొప్ప ఆర్థిక శాస్త్రజ్ఞులు అందరూ మరియు స్వతంత్ర ఆర్థిక విశ్లేషక సంస్థలూ అంగీకరిస్తున్నమాట అయినందున కూడా పైన పేర్కొన్న నిబంధనల క్రింద చర్యలు చేపట్టి నల్ల డబ్బును తేవడం ఆవశ్యకము.,

B. ***దేశ ఆంతరిక వ్యవస్థలో పేరుకుపోయిన నల్లడబ్బు అక్రమ సంపదలను అంతం చేయటానికి గాను రెండు ముఖ్య ప్రక్రియలు, ఉపాయములు : -*** **(i)** *భారత్ లోని పన్నుల విధానము చాలా జటిలము, అది నల్ల డబ్బు, అవినీతి అధిక ధరలు పేదరికము మొదలైన వాటిని పెంచేదిగా ఉన్నది అనే ఒక విషయంలో ప్రపంచములోని పెద్ద పెద్ద ఆర్థిక శాస్త్రజ్ఞులు,పన్నుల విషయంలో విశేషజ్ఞులు మరియు కరప్షన్ వాచ్ డాగ్స్ ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు.అది పేదలను దృష్టిలో పెట్టుకొనిచేసినది కాదు. ఎందుకంటే మన పన్నుల విధానములో ఒక రకం ప్రత్యక్ష పన్ను ఉన్నది. అది సంపన్నులు చెల్లించేది అట్లే 31 రకాల పరోక్ష పన్నులున్నాయి. దాని భారం హిందూస్తాన్ లోని 100 కోట్లకు పైబడిన పేదలు సాధారణ ప్రజలపై పడుతుంది. మన దోష పూరిత పన్నుల విధానము కారణమున వినియోగదారుడు ఉత్పాదనల ఉత్పత్తి ధరల పైన 50 నుండి 100 శాతం వరకు పన్నుల రూపంలో అధిక ధర చెల్లించ వలసి ఉంటున్నది. అది వినియోగదారుని మౌలిక అధికారాలు మరియు వారి హితమునకువిరుద్ధము. అట్లే ప్రపంచ దృష్టి తో పోల్చి చూసినా ఇది చాలా ఎక్కువ. అందులకే మన పన్నుల విధానములో సమూల పరివర్తన చాలా అవసరం మా ప్రతిపాదన - కష్టమ్స్ ఇంపోర్టు మొదలైన అంతర్దేశీయ పన్నులను విడిచి పెట్టి అన్ని రకాల దేశీయ పన్నులను సమాప్తం చేసి 1% నుండి 2 % బ్యాంక్ ట్రాన్సాక్షన్ టాక్సు (B.T.T) ప్రవేశ పెట్టి100 రూ. 500 రూ. 1000 రూ. పెద్దనోట్లను వెనకకు తీసుకుంటే నల్ల డబ్బు,అవినీతి,చీకటి బజార్లు, అధిక ధరలు, పేదరికము, అవిద్య , నిరుద్యోగం, నకిలీ కరెన్సీ,నక్సల్వాదము,ఆటంక వాదము మొదలైన అన్ని అనైతిక అక్రమ కార్యముల పైన ఒకేసారి అంకుశము వేయవచ్చును.ఈ సమస్యల పైన పార్లమెంటులో విస్తారమైన చర్చ చేసి సాహసికమైన వ్యవహారపూర్ణ మైన గట్టి నిర్ణయము తీసుకోవాలి. ఈ విషయములోపూర్తి వివరణ పత్రమును మేము దీనితో జత చేస్తున్నాము దేశ ప్రగతి కొరకు మరియు రయితుల, పేదల ఉద్ధరణ కొరకు గాను ఈ ప్రక్రియలతో ప్రభుత్వానికి ప్రతి ఏడాదీ 1530 లక్షల కోట్ల రూపాయలు పన్ను రూపంలో సులభంగా లభిస్తాయి*

***' రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా '*** *ను అనసరించి ప్రతి దినము సరాసరి 2.5 లక్షల కోట్ల రూపాయలు అట్లే సాలీనా సుమారు 700 లక్షల కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్లు బ్యాంకులలో జరుగుతాయి,పెద్ద నోట్లు రద్దు చేసినపుడు ఆ టాక్సులు అన్నీ రద్దు చేసి B.T.T. ప్రవేశ పెడితే ప్రతి ఏడాదీ 1500 నుండీ 2000 లక్షల కోట్ల రూపాయలు ట్రాన్సాక్షన్ లవుతాయి . మనము ప్రగతి పనులకూ,దేశాన్ని నడిపించటానికీ 1 % ట్రాన్సాక్షన్ టాక్సు వసూలు చేసినా సరిపోగలదు. పెద్ద నోట్లు మరియు అధిక పన్నులు అన్ ఎక్కౌంటేడ్ మనీకి ముఖ్య కారణము.* ***పేదలు, మరియు బ్యాంకింగ్ సిస్టం లో కలవని సామాన్య ప్రజల ఆర్థిక వ్యవహారములకు 50 రూ. లేదా ఇంకా చిన్న నోట్లతో పని జరిగి పోతుంది. భారత్ ప్రభుత్వ లెక్కల ప్రకారం కూడా పేదవానికి 26 రూ.నుండి 32 రూ. కంటె తక్కువే సగటు ఆదాయం రోజుకు ఉంటుంది.*** *ఈ ప్రతిపాదన పట్ల గంభీరతతో ఆలోచనచేసి జాతీయ స్థాయిలో నిష్పాక్షిక చర్చ చేయుట అత్యంత ఆవశ్యకము.*

**(ii).**

*పిత్రార్జితమైన భూమి పిత్రార్జితమైన ఇతర సంపదలను మినహాయించి, ఐదు కోట్ల రూపాయలకు మించి సంపద ఉన్న వ్యక్తుల ,కుటుంబాల, కంపనీలమరియు సంస్థల వివరాలకొరకుమచ్చ లేని జీవనము గడపిన ప్రభుత్వాధికారుల పర్యవేక్షణలో ఒక శక్తి వంతమైన సమితిని ఏర్పాటు చేసి పూర్తి పరిశోధనతరువాతఏ ఏఅక్రమ భూమి, భవనములు, ఆదాయానికి మించిన ఇతర అధిక సంపదలు మొదలైనవి దొరుకుతాయో వాటిని ప్రభుత్వపరం చేయాలి.*

**5. *ఫిజికల్ లేదా టెక్నికల్ ఇన్వెస్టిగేషన్:***

*విదేశీ రాయబార కార్యాలయాల ద్వారా జారీచేయబడిన వీసా మరియు ఇమ్మిగ్రేషన్ విభాగములతో విదేశాలకు వెళ్ళే ఉన్నత రాజకీయ నాయకులు, ప్రధమ శ్రేణి ప్రభుత్వాధికారులు, పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తల విదేశీ యాత్రలు వాటి ఉద్దేశ్యముల విషయంలో సరియైన వివరములను సేకరించాలి అట్లే ఇంటర్నేషనల్ గేట్ వేజ్ పైన సర్వయిలన్సు ఉంచి, దేశంలో ఉంటూ విదేశాలలో నితమ ఖాతాలను నడిపిస్తూ ఉండేవారివిషయంలోవివరణసంపాయించి అవసరమైన చోట తగిన చర్యలు చేపట్టాలి*

**6.*మారిషస్ రూట్*** *లో దేశంలోనికి వచ్చిన డబ్బు వివరాల కొరకు ప్రభుత్వం పార్లమెంటులో ఒక చట్టం చేసి తద్వారా మారిషస్ రూట్లో వస్తున్న డబ్బు యొక్క పుట్టుక స్థానాలను కనిపెట్టవచ్చు.*

**7.** *దేశములో తెరువబడిన విదేశీ బ్యాంకులలో డబ్బు జమచేసే వ్యక్తులు, కంపనీలు, సంస్థలు అట్లే దేశములోని అన్ని బ్యాంకులలోని ఏ శాఖనుండి అయినా ఒక కోటి రూపాయలకు మించి ధనమువిదేశాలలోకి పోతే వాటి పైన పర్యవేక్షణ కొరకు ఒక ప్రత్యేక ఆర్థిక సమితి ఏర్పాటు చేయాలి.*

***అవినీతిని అరికట్టడానికి శీతాకాల సమావేశాల్లో నేతక్షణమే మూడు అడుగులు వేయాలి. దాని వలన ప్రభుత్వం అవినీతిని అంతం చేయటానికి వాస్తవంగా చాలా గంభీరంగా ఉన్నట్లు గాఅనిపిస్తుంది***

**1.** *పటిష్టమైన **జన లోక్ పాల్ బిల్లు** నుఈ శీతాకాల సమావేశాల్లో నేఆమోదించాలి.*

*2. ప్రజాప్రతినిధి, కోర్టు పోలీసు, రెవిన్యూ అధికారి,ప్రభుత్వ విభాగములు అన్నిటి ఉన్నతాధికారులు ఆదిగా సుమారు 33లక్షల ప్రభుత్వాధికారులు దేశములో 121 కోట్ల ప్రజలకు నిత్యమూ న్యాయంప్రదానంచేయటానికిగాను ప్రస్తుతంనెలకొనిఉన్న న్యాయము చట్టముల వ్యవస్థలో పనిచేస్తున్నారువారి లోపలఉన్న తనైతికత,ఆధ్యాత్మికతలను తీసుకురావటం కొరకు అట్లే ఈ సంపూర్ణ ప్రక్రియను అధిక శక్తివంతము,సక్షమము, ప్రభావ దాయకము, మరియు జవాబుదారీగా తీర్చిదిద్దటానికి ఒకకట్టుదిట్టమైనరణనీతినిరూపొందించాలి.* ***విధాన, పరిపాలక,న్యాయ వ్యవస్థలను ఇంకా అధికమైన పారదర్శకత మరియు జవాబుదారీగా తయారుచేసే విషయంలో తత్ సంబంధమైన చట్టాలలో అవసరమైన మార్పులు చేయాలి.***

***3.*** *ఆర్థిక విధానములు మరియు ప్రస్తుతము నెలకొని ఉన్న పన్నుల విధానములో ఒక విప్లవాత్మకమూ,న్యాయపూర్ణమైన పరివర్తన తెచ్చి, **అన్ని రకాల దేశీయ పన్నులను రద్దు చేసి 1నుండి 2 % ట్రాన్సాక్షన్ టాక్సు అమలు చేయాలి.** అట్లే దేశమును మెల్ల మెల్లగా చెక్,డ్రాఫ్ట్, బ్యాంక్ ట్రాన్స్ఫర్, డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్, స్మార్ట్కార్డు, మోబయిల్ ట్రాన్స్ఫర్ మొదలైనవాటిపైన ఆధారపడే **క్యాష్ ఫ్రీ ఎకానమీ**వైపునకు తీసుకెళ్ళాలి. పెద్ద నోట్లు రద్దు కాబడితే, అట్లే కనీస ట్రాన్సాక్షన్ టాక్సు మాత్రమే అమలుచేస్తే ప్రజలకు పారిశ్రామికు*

లకు, వివిధ రీతులలో 32 రకాల టాక్సుల నుండి ముక్తి లభిస్తే, ఆనాడే నల్ల డబ్బు మరియు అవినీతి 99% అంతం అవుతాయి. జాతీయ స్థాయిలో విస్తృతమైన చర్చ వెంటనే జరగవలసిన ఒక ప్రతిపాదన ఇది.

## III. వ్యవస్థా పరివర్తన యొక్క ఆరు ముఖ్య అంశములు : -

### 1. జాతీయ రైతు ఆదాయ కమీషన్ ఏర్పాటు చేయటం

జాతీయ రైతు ఆదాయ కమీషన్ ఏర్పాటు చేసి రైతు తన పొలంలో పండించే పంటకు సమానమైన అదనపు ధనరాశి (కాంపెన్సేషన్) ఇవ్వాలి. దాని వలనఏ ఒక్కరైతు ఆత్మ హత్యకూ బాధ్యులు కాకుంటారు. మరియు దేశములో అధిక ధరలు, రైతుల పేదరికమూ తీరి పోతాయి. పల్లె లు పేదలు, శ్రామికులు, చేతిపనివారు, దళితులూ మరియు రైతులకు వారి జనసంఖ్యనుబట్టి అధికారము, బడ్జట్టు లోభాగస్వామ్యం ఇవ్వాలి. మరియు వారి శ్రమకు విలువకట్టే టపుడుజరిగే పక్షపాత ములను అంతం చేసి వారికి ఆర్థిక సామాజిక న్యాయము కల్పించాలి. స్వాతంత్ర పోరాటం ఈ జనమే చేశారు.

అందుచేత మొదటఆంగ్లేయులు భూసేకరణ చట్టం చేసి వీరందరినీ నైపుణ్యత లేని శ్రామికుల హోదాలో నిల్లబెట్టా రు వారిని పీడించారు. అదే పని స్వాతంతర్యానంతరము కూడా భారత్ లో కొనసాగుట చాలా సిగ్గు పడే విషయము. మనందరి పూర్వీకులు మూలంలో గ్రామవాసులే, భారత్ యొక్క ఆత్మ పల్లె లలోవసిస్తు ంది షయినింగ్ ఇండియా మరియు దారిద్ర భారత్ మధ్య ఉన్న అడ్డు గోడనుమనము కూల్చేయాలి.

### 2. సమాన విద్యా వ్యవస్థ : -

ఉన్న త ఆధ్యాత్మి క విలువలు సంస్కా రములతో అందరికీ తమ తమ మాతృభాషలలో ఉచితముగా ఇచ్చే సమాన విద్య యొక్క మౌలిక అధికారము లభించవలెను. అలా జరిగితే దేశంలోని పిల్లలు గుణవంతులవుతారు, వారు దేశద్రోహులు కా కుండా నిజమైన దేశ రక్ష కులవుతారు. జీవితంలో ఎన్న డూ అవినీతి, అనైతిక ఆచరణ మరియు అక్రమ కార్యములు చేయ జాలనంతగా చిన్న తనం నుండే పిల్లలలో నైతికత యొక్క అత్యున్న త ఆదర్శములను నింపాలి. వారు స్వతహాగానే ఆత్మా నుశాసనములో ఉంటారు. విద్యారంగములో మౌలిక పరివర్తన తేనిదే అవినీతి, అక్రమ ఆచరణల నుండి దేశానికి ముక్తి లభిం చదు. జర్మ నీ ఫ్రాన్స్, చైనా, మరియు జపాన్ తరహాలో తమ భాషలలోనే విద్యా వ్యవస్థ ఉంటే గ్రామములు, పేదలు, శ్రామికు లు, మరియు రైతుల బిడ్డలు కూడా డాక్టర్, ఇంజనీర్, శాస్త్రజ్ఞుడు, ఐ.ఏ.ఎస్. ఐ.పీ.ఎస్. అగుటకు అవకాశం దొరుకుతుంది. ఆధునికత, ప్రగతి, విజ్ఞానము మరియు సాంకేతిక పరిజ్ఞా నానికి మేము విరోధులము కాము, కానీ ఆంగ్ల భాషకు సామానాంతరముగా మన దేశ భాషలలో శాస్త్ర సాంకేతిక ఆది విద్యలు నేర్పాలని మేము కోరుకుంటాము.

### 3. సమాన వైద్య వ్యవస్థ :

ప్రగతి పథం నుండి వంచన చేయబడుతున్న 84 కోట్ల మంది ప్రజలందరికీ ఒకే తీరులో ఆసుపత్రులలో ఉచిత వైద్య చికిత్స లభించాలి బ్రతకటానికీ, వైద్యం చేయించుకోటానికీ అధికారం అవకాశం కేవలం ధనికులకేనా ? ప్రభుత్వం వారి లెక్కల ప్రకారం కూడా సుమారు 65 నుండి 70% ప్రజలు జబ్బు పడిన తరువాత అలోపతీ యొక్క ఖరీదయిన వైద్యము చేయించుకోలేకపోతున్నారు. అట్లే ఆ వైద్యం చేయించుకునే 30-35% రోగులలో 50% రోగులు అప్పులు చేసో లేదా ఇల్లు/పొలం అమ్మియో వైద్యం చేయించుకోగలుగుతున్నారు. రమారమి 70% రోగులు పరంపరాగత వైద్యవిధానాలలో కూడా వ్యాధి నివారణ చేసుకోవచ్చును. భారతీయ చికిత్సాపద్ధతిలో మనము 90-99 % రోగములకు ఉపచారము చేయవచ్చును, దీని పైన విస్తారమైన శోధన, అనుసంధానము జరగాలి.

### 4. ఎన్నికల సంస్కరణలు :-

**(1)** స్టేట్‌ఫండింగ్ ఎలెక్షన్ (ప్రభుత్వ ఖర్చుతో ఎన్నికలు),

**(2)** తప్పనిసరి వోటింగు కొరకు వోటు వేసే పౌరులకు ఉద్యోగమూ, పరిశ్రమ మరియు శాసనము మొదలైన వాటి పక్షము నుండి ఇవ్వబడే వసతులలో ప్రాధమికత కల్పించు నట్లు ఏర్పాటులుచేయుట,

**(3)** స్థానికసంస్థలు, విధాన సభ, మరియు లోక్ సభ మొదలైన వాటికి ఒకేసారి ఎన్నికలు జరపాలి,

**(4)** ప్రధాన మంత్రిని ప్రజలే స్వయంగా ఎన్నుకొనటం మొదలైన ఎన్నికల సంస్కరణలు జరిగితే యోగ్యులు, నిష్కళంక ప్రజలు విధాన సభ మరియు పార్లమెంటులకు చేరుకుంటారు, ప్రజాస్వామ్యము దోపిడీ స్వామ్యము కాకుండా కాపాడబడుతుంది. పార్లమెన్టులో కూర్చొని వారు దేశ హితములో తగిన చట్టాలనుతయారు చేస్తారుమరియుటాక్సు డబ్బు పూర్తి నిజాయతీతో దేశ ప్రగతి కొరకు వినియోగిస్తారు

### 5. జాతీయ నిర్వహణా విధానము : -

నీటి నిర్వహణ, పారిశుధ్యము, ఈగవర్నన్స్, జాతీయ సంపదల నిర్వహణలకున్యాయపూర్ణ, పారదర్శికవిధానము, జనాభా నియంత్రణకు కట్టు దిట్టమైనవిధానము మొదలైనవాటిద్వారా వ్యవస్థను పారదర్శి మరియన్యాయ పూర్ణముగా చేసి దేశమును సర్వాంగీణ వికా వికాస శిఖరాలకు తీసుకురావాలి.

### 6. ఆంగ్లేయనల్ల చట్టాలనురద్దు చేసి స్వదేశీ వ్యవస్థను స్థాపనచేయటం :-

భూ సేకరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలిఅట్లే మద్యపాన నిషేధ చట్టాన్ని చేసి దేశమును కాపాడాలి. ఇదే విధంగా మహాత్మా గాంధీజీ కలలు కన్న రీతిలో ఆంగ్లేయుల కాలములో చేసిన 34,735నల్ల చట్టాలనుపాక్షికంగానో పూర్ణరూపంలోనో మార్చివేసి నిజమైన చట్టాలను స్వదేశీ వ్యవస్థా రాజ్యమును దేశములో స్థాపన చేయాలి న్యాయ వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థలు సరిగా ఉన్న దేశములో ఎటువంటి అపరాధము, హింస, అశాంతి, అట్లే పేదరికము ఉండజాలవు. భారత్ తక్షణమే ఒక నూతన ఆర్థికవిప్లవం మరియు న్యాయ విప్లవముల అత్యంత ఆవశ్యకత ఉన్నది. ప్రతి ఏడాదీ విదేశీ కంపనీల ద్వారా జరుగుతున్న లక్షల కోట్ల రూపాయల ఆర్థిక లూటీ నుండి దేశమును కాపాడటానికీ, అట్లే స్వదేశీ ఉత్పాదనలను ప్రోత్సహించటానికీ తద్వారా దేశ భక్త స్వదేశీ ప్రేమగల పౌరులకు స్వదేశీ ఉత్పాదనలను

*గుర్తించుటకుగానూ దాని కొరకు స్వదేశీకి ప్రతీక చిహ్న రూపముగా* ***స్వదేశీ శబ్దమును*** *స్వదేశీ ఉత్పత్తు లలేబుల్సు పైన ముద్రింప జేసే చట్టమును ప్రభుత్వంచేయాలి. శాకాహారమునకుఆకుపచ్చ లేబుల్సు మాంసాహార వస్తు వులకుఎరుపు రంగు లేబుల్సు తప్పనిసరి అయినట్లు గాఈ స్వదేశీ లేబుల్సు కూడా రావాలి. స్వదేశీ,విదేశీ ఉత్పాదనలను తెలుసుకోటం మన మౌలిక అధికారము, అది మనకు లభించాల్సిందే! దీనికి నీలి రంగును ఎంపిక చేయవచ్చును. ఈ మూడు పనులూ జరిగితే దేశంలో ఏ ఒక్క వ్యక్తి కూడా పేదవాడు, చదు వురానివాడు, లేదా నిరుద్యోగిగా ఉండబోడు. పేదరిక కారణముగా ఏ ఒక రైతు ఆత్మ హత్యకు పాల్పడడు. ఏ ఒక వ్యక్తీ ఆకలితో ఉండడు . అందరికీ సమాన రూపంలో గౌరవము స్వాభిమానముతో జీవించే హక్కు లభిస్తు ంది*

*కేంద్ర ప్రభుత్వము ఈ శీతాకాల సమావేశాల లోనే ఈ మూడు సమస్యల విషయంలో తత్క్షణం ముఖ్యమైన నిర్ణయాత్మ కమైన అడుగు కదపనిచో ఉత్తర ప్రదేశ్ తో కలిసి ఐదు విధాన సభల ఎన్ని కలలో విధాన సభ ఎన్ని కలకు ముందు, ఆ తరువాత యావత్ దే శములో ఒక చాలా పెద్ద ప్రజా ఉద్యమంనిలబెట్టడంమాకుబాధ్యతఅవుతుంది. మీరు ఒక వారం లోపలే మీ స్పందనను మాకు తెలియ జేస్తా రనినా ప్రగాఢ విశ్వాసము. తద్వారానల్లధనము, అవినీతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి, గాంభీర్యం విషయమై దేశప్రజలకు సాక్ష్యాధా రాలతో మేము తెలియ చెప్పగలము .*

***Sd/-***

**(స్వామీ రామ్ దేవ్) .**

***మాన్యులు దా. మన్మోహన్ సింగ్ గారు,***
***ప్రధాన మంత్రి భారత ప్రభుత్వము,***
***సౌత్ బ్లా క్, కొత్త డిల్లీ -110011***

**************************************************************************************

***నిర్వహణాకార్యాలయము :*** *రాజీవ్ భవన్ పతంజలియోగపీఠము-II,*
*మహర్షి దయానంద్ గ్రామ్ బహాదరాబాద్ వద్ద, హారిద్వార్-249405,ఉత్తరాఖండ్,భారత్*
*Admin.Office:Rajeev Bhavan,PatanjaliYogpeeth-II,MaharshiDayanand Graam,Near Bahadarabad,Haridwar,-249405 Uttaraakhand ,India*
*టెలి.ఫో.01334-244107,244008, ఫాక్సు :01334-244805,240664*
*ఈ.మెయిల్ :bharatswabhimanheadoffice@gmail.com, వెబ్. bharatswabhimantrust.org &*
*www.bharatswabhimanap.com*